**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.07-2018.**

## లారీతో ఆర్.టి.సీ బస్సును ఢీకొట్టిన కేసులో నిందితుడికి జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.377/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన ఇబ్రహింపట్నంకు చెందిన బలత్తుల లక్ష్మన రావు(36)కు ది.03.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గుడివాడకు చెందిన కుంభం నాగరాజు అవనిగడ్డ నుండి మియాపూర్ వెళ్ళు బస్సుకు డ్రైవర్‌గా పనిచేస్తుండగా ది.12.06.2018న సాయత్రం 7 గంటలకు అవనిగడ్డ డిపోనుండి బయలుదేరి విజయవాడ భవానీపురం బైపాస్ రోడ్డు నుండి వెళ్ళుచుండగా ఎట్‌కిన్‌సన్ స్కూల్ సెంటర్ దాటి పెట్రోల్ బంక్ సమీపానికి వచ్చు సరికి పై నిందితుడు లారీని గొల్లపూడి వైపు నుండి సితార సెంటర్ వైపు వెళ్ళుతూ పెట్రోల్ బంక్ సమీపంలోని డివైడర్ కటింగ్ చేస్తు అజాగ్రత్తగా లారీని నడిపి ఆర్.టి.సి బస్సును ఆయిల్ ట్యాంక్ దగ్గరలో డీకొట్టి ప్రమాదానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి బాధితుడు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.03.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---